క్లుప్తంగా

'మున్నూరు కాపు' నాయకుల అరెస్ట్, విడుదల



వర్ధన్నపేట : ప్రగతిభవన్ ముట్టడికి పిలుపు నిచ్చిన క్రమంలో మున్నూరు కాపు సంఘం మండల నాయకులను పోలీసులు మంగళ వారం ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం వదిలేశారు. అరెస్టైన వారిలో కోలమల్లయ్య, ఆకుల సత్యం, ఏదు నూరి శ్రీనివాస్, గై శివ, శివకుమార్, సంపెంగి వెంకన్న తదితరులున్నారు.

హాస్టళ్ల నిర్వాహకులపై చర్య తీసుకోవాలి

నర్సంపేట : పట్టణంలోని ప్రైవేట్ లేడీస్ హాస్టళ్ల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని ఏబీ ఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ డిమాండ్ చేశారు. పట్టణంలో చింతం సిద్దు అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో నరేష్ మాట్లాడారు. పట్టణంలో పలు లేడీస్ హాస్టళ్లు ప్రభుత్వ అనుమతి లేకున్నా విచ్చలవిడిగా ఏర్పాటయ్యాయని తెలిపారు. విద్యార్థినుల నుంచి వేలాది రూపా యలు దండుకుంటున్నా సరైన వసతులు కల్పించడం లేదని చెప్పారు. సమావేశంలో నాయకులు ప్రశాంత్ భూషణ్, రవీందర్, చర ణ్ తేజ, వినయ్‌కుమార్, రఘు, రామకృష్ణ, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌బీఎస్ మండల కన్వీనర్‌గా లింగారెడ్డి



గీసుకొండ : మండలంలోని కొమ్మాలకు చెందిన బీఆర్ ఎస్ సీనియర్ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు వీరాటి లింగారెడ్డిని రైతు బంధు సమితి (ఆర్‌బీఎస్) మండల కన్వీనర్‌గా నియమించినట్లు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో ఈ పదవిలో కొనసాగిన ఎలుకుర్తికి చెందిన బొమ్మినేని మాధవరెడ్డి ఇటీవల మృతి చెందటంతో ఆ స్థానాన్ని లింగారెడ్డితో భర్తీ చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. తనను కన్వీనర్‌గా నియమించిన ఎమ్మెల్యే ధర్మారెడ్డికి లింగారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

కానిస్టేబుల్ మృతి



గీసుకొండ : స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పని చేస్తున్న కానిస్టేబుల్ దౌడు అశోక్ (39) గుండెపోటుతో మృతి చెందిన ఘటన మంగళవారం చేసుకుంది. మృతుడి భార్య జాన్సీ కథనం ప్రకారం.. వరంగల్ పెద్దమ్మగడ్డకు చెందిన అశోక్ (పీసీ నంబర్ 1491) గీసుకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో డయల్ 100 డ్యూటీ చేస్తున్నాడు. విధి నిర్వహణలో భాగంగా గీసుకొండలోని ఓ కిరాణా షాపు ఎదుట ఉండగా ఉదయం 9.30 గంటలకు ఫిట్స్‌తో కిందపడిపోయాడు. పోలీసులు, గ్రామస్తులు ఆటోలో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ గుండెపోటుకు గురై మృతి చెందాడు. మృతుడికి భార్యతోపాటు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. మామునూరు ఏసీపీ సతీష్‌బాబు, గీసుకొండ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, ఎస్సైలు వెంకన్న, శ్వేత వరంగల్ ఎంజీఎం ఆస్పత్రి మార్చురీకి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ తెలిపారు. అశోక్ మృతికి పోలీసు అధికారులు, ప్రెస్‌క్లబ్ ప్రతినిధులు సంతాపం తెలిపారు.

చికిత్స పొందుతున్న వివాహిత..

నల్లబెల్లి : గడ్డి మందు తాగి ఆత్మహత్యకు యత్నించిన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వివాహిత మృతి చెందింది. ఎస్సై నైనాల నగేష్ మంగళవారం విలేకరులకు వివరాలు వెల్లడించారు. మండలంలోని శనిగరం గ్రామానికి చెందిన మామిడిపల్లి రమేష్ భార్య కవిత (30) ఈనెల 27న అత్త కేతమ్మ కోప్పడడంతో ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించింది. కుటుంబ సభ్యులు ఆమెను నర్సంపేట ఏరియా ఆస్పత్రిలో చేర్చగా మెరుగైన చికిత్స కోసం వరంగల్‌లోని ఎంజీఎంకు తరలించారు. అక్కడ కవిత చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మంగళవారం ఉదయం మృతి చెందింది. కవిత క్షణికావేశంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిందంటూ ఆమె సోదరుడు బొమ్మకంటి నర్సంగం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మృతదేహం లభ్యం

వర్ధన్నపేట : మండలంలోని ఉప్పరపల్లి గ్రామ శివారులోని ఎస్సారెస్పీ కాలువలో హనుమకొండ జిల్లా గుండ్ల సింగారం గ్రామానికి చెందిన ఆకుతోట ఉప్పలయ్య(60) మృతదేహం మంగళవారం లభించినట్టు ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. ఉప్పలయ్య ఈనెల 25 నుంచి కనిపించకుండా పోవడంతో కుటుంబ సభ్యులు కేయూ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసుల విచారణలో భాగంగా ఎస్సారెస్పీ కాలువలో ఆయన మృతదేహాన్ని గుర్తించారు.

క్రీడలతో బంగారు భవిష్యత్



నర్సంపేట రూరల్ : మాట్లాడుతున్న హరిహరణ్



నర్సంపేట : ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ప్రిన్సిపాల్ జ్యోతి



సంగెం : నివాళులర్పిస్తున్న వలంటీర్లు, టీచర్లు



వర్ధన్నపేటలో..

● ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

నర్సంపేట : క్రీడలతో బంగారు భవిష్యత్తుకు బాటలు పడతాయని బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని అక్షర ద స్కూల్, బిట్స్ పాఠశాలల్లో జాతీయ క్రీడా దినోత్సవాన్ని మంగళవారం వేడుకగా నిర్వహించారు. బిట్స్ ప్రిన్సిపాల్ జ్యోతి ఆధ్వర్యంలో ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్‌రెడ్డి మాట్లాడారు. ధ్యాన్‌చంద్ ఒలింపిక్స్‌లో దేశానికి మూడు బంగారు పతకాలు సాధించారని కొనియాడారు. విద్యార్థులు చదువుల్లోనే కాకుండా క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. కార్యక్రమంలో విద్యాసంస్థల కార్యదర్శి డాక్టర్ రాజేశ్వర్‌రెడ్డి, కోశాధికారి డాక్టర్ వనజ, బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పి.రాజేంద్రప్రసాద్‌రెడ్డి, సీఎఓ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మాంటిస్సోరీ స్కూల్‌లో..

పట్టణంలోని మాంటిస్సోరి హైస్కూల్‌లో జాతీయ క్రీడా, తెలుగు భాషా దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు ఉపన్యాస, తెలుగు పద్యాలు, దేశభక్తి గీతాల పోటీలు నిర్వహించారు. విజేతలకు కరస్పాండెంట్ ఎర్ర జగన్‌మోహన్‌రెడ్డి బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎర్ర జగన్‌మోహన్‌రెడ్డి, డైరెక్టర్ ఊర్మిళ, ప్రిన్సిపాల్ కడియం శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపల్ ఆలోజి ధారావత్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

నర్సంపేట రూరల్ : మండలంలోని లక్నెపల్లి శివారులోని బాలాజీ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ స్పోర్ట్స్ డే వేడుకలను ప్రిన్సిపాల్ హరిహరన్ ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ నారాయణ, రంజిత్, పీడీ సూరయ్య, ఏఓ సురేష్, ఫణీంద్ర పాల్గొన్నారు.

సంగెం : మండలంలోని కాపుల కనపర్తి గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం వెంకన్న మాట్లాడారు. హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ స్ఫూర్తితో విద్యార్థులు క్రీడల్లో జాతీయస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో యువ కేంద్రం వాలంటీర్ గాలి భిక్షపతి, వెల్దండ సురేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట : మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ధ్యాన్‌చంద్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రాజు, ఉపాధ్యాయులు లలిత్‌కుమార్, విజయ్, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

నిరవధిక సమ్మెకు మద్దతివ్వాలని వినతి



నర్సంపేట : మాజీ ఎమ్మెల్యే మాధవరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఏఎన్‌ఎంలు

నర్సంపేట : సమస్యల పరిష్కారం కోసం తాము చేపట్టిన నిరవధిక సమ్మెకు మద్దతివ్వాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి సెకండ్ ఏఎన్‌ఎంలు మంగళవారం వినతిపత్రం అందజేశారు. తొలుత పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాధవరెడ్డిని సెకండ్ ఏఎన్‌ఎంలు సుజాత, యాకలక్ష్మీ, చంద్రకళ, అనురాధ, రజిత, సుజాత, కవిత కలిసి తమ సమస్యలు వివరించారు. అనంతరం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడారు. ఏఎన్‌ఎంల సమ్మెను బీఆర్‌ఎస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదన్నారు. రెండు దశాబ్దాలుగా పని చేస్తున్న సెకండ్ ఏఎన్‌ఎంలను వెంటనే రెగ్యులర్ చేయాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పార్టీ మండల అధ్యక్షుడు బానోతు లక్ష్మణ్‌నాయక్, నర్సంపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి కిరణ్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి సందీప్, యూత్ కాంగ్రెస్ మండల నల్లబెల్లి అధ్యక్షుడు పురుషోత్తం సురేష్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి ఎంబాడి శివగణేష్, నాయకులు గోపు మహేందర్‌రెడ్డి, బాల్ నాయక్, మైదం రాకేష్, కొర్ర రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : సెకెండ్ ఏఎన్‌ఎంలు స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా గోపాల్‌నాయక్‌కు కలిసి వినతిపత్రం అందజేశారు. సమ్మెకు మద్దతు తెలిపాలని కోరారు. కార్యక్రమంలో సెకండ్ ఏఎన్‌ఎంలు వనజ, మధురిమ, విజయకుమారి, మంజుల, పుష్పలత, ప్రవీణ, శారద, స్వప్న, చంద్రకళ, వసంత, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థికి మంత్రి చేయూత



రాయపర్తి : మండలంలోని పెర్కవేడు గ్రామానికి చెందిన వసుల యాకయ్య కొడుకు రమేష్‌కు పాండిచేరి యూనివర్సిటీలో ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ చదివేందుకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు రూ.50 వేలు చేయూత అందించారు. పేదరికం నేపథ్యంలో ఎమ్మెస్సీ చదివేందుకు ఇబ్బంది ఉందంటూ యాకయ్య మంత్రిని మంగళవారం ఆశ్రయించగా ఆయన స్పందించి నగదు అందజేసి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్, ఎంపీటీసీలు చిన్నాల తారశ్రీ రాజబాబు, బండి అనూష రాజబాబు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బొమ్మెర వీరస్వామి, ఉపసర్పంచ్ మంగిశెట్టి రాజు, నాయకులు బాషబోయిన సుధాకర్, గారె కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలతో చీడపీడల నివారణ



మాట్లాడుతున్న శాస్త్రవేత్త రాజు

రాయపర్తి : సస్యరక్షణ చర్యలు చేపట్టి వరిపైరులో చీడపీడలను నివారించాలని మామునూర్ కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త డాక్టర్ రాజు తెలిపారు. మండలంలోని రాజ్‌నాయక్ తండాలో కేవీకే ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన అవగాహనా సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో వరిపైరులో చీడపీడల బెడద ఉందని చెప్పారు. వరిపైరును కాపాడుకునేందుకు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. తొలి దశలో కాండం తొలుచు పురుగు, కాండం కుళ్లు, వేరు కుళ్లు, బ్యాక్టీరియా, ఎండు మచ్చ ఆశించి పంట నష్టాన్ని కలిగిస్తాయని చెప్పారు. పంట పొట్టదశ నుంచి కోత వరకు కంకినల్లి, అగ్గితెగులు, పచ్చదోమ, మానిపండు తెగులు, పురుగులు ఆశించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త గణేష్, సర్పంచ్ జగన్‌నాయక్ పాల్గొన్నారు.

తెలుగు భాషా దినోత్సవం



చెన్నారావుపేట : స్థానిక కేజీబీవీలో గిడుగు రామ్మూర్తి జయంతి వేడుకలను పురస్కరించుకోని తెలుగు భాషా దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాసం, కవితలు, పద్యాల పోటీలు నిర్వహించారు. స్పెషల్ ఆఫీసర్ జ్యోతి తెలుగు భాషా గొప్పతనాన్ని వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తేజస్విని, సరస్వతి, దేవిక, విపంచి, ఉమ, మౌనిక పాల్గొన్నారు.

సీనియర్ అసిస్టెంట్‌గా సాయికృష్ణ

నర్సంపేట రూరల్ : తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా సాయికృష్ణ మంగళవారం విధుల్లో చేరారు. అనంతరం ఆయన తహసీల్దార్ విశ్వప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఖిలా వరంగల్ తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహించిన సాయికృష్ణ బదిలీపై నర్సంపేటకు వచ్చారు. సాయికృష్ణ 2017–19 వరకు నర్సంపేట ఆర్‌ఐగా విధులు నిర్వహించారు.

జాతీయ స్థాయి పోటీల్లో 'ఫుస్కోస్' ప్రతిభ



విద్యార్థులతో హెచ్‌ఎం, తదితరులు

వర్ధన్నపేట : జాతీయ స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో పట్టణంలోని ఫుస్కోస్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారని హెచ్‌ఎం డైసీ తెలిపారు. ఈనెల 26, 27 తేదీల్లో హర్యానాలోని జింజర్ జిల్లాలోని మహర్షి దయానంద సరస్వతి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన షటిల్ బ్యాడ్మింటన్ అండర్ 17 విభాగంలో డబుల్స్‌లో జశ్వంత్, పరమేష్ పాల్గొని రజత పతకం సాధించగా అండర్ 14 విభాగంలో సింగిల్స్‌లో అరవింద్ రజత పతకం సాధించాడు. ఆ ఇద్దరినీ పాఠశాలలో మంగళవారం సన్మానించారు. విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయుడిని అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మేరీ ఆంటోని, ఏఓ జెనీఫర్, ఉపాధ్యాయులు కృష్ణ పాల్గొన్నారు.

కరాటేలో డిప్లొమా సర్టిఫికెట్



నర్సంపేట : ముంబైలో ఈనెల 27న పునకోషి షిటో ఖాన్ కరాటే అసోసియేషన్ ఇండియా కోఆర్డినేటర్ షిహన్ గణేష్ మార్గజి ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్షలో పట్టణానికి చెందిన రచ్చ శ్రీనుబాబు బ్లాక్ బెల్ట్ 7వ డిగ్రీ జపాన్ డిప్లొమా సర్టిఫికెట్ సాధించారు. ఆయన 27వ కటాస్ ప్రదర్శించి, టెక్నికల్ ఓపెన్ ఎగ్జామ్‌లో డిప్లొమాను దక్కించుకున్నారు. జపాన్ గ్రాండ్ మాస్టర్ కెవిన్ పునకోషి, సౌత్ ఆఫ్రికా గ్రాండ్ మాస్టర్ గోవిందర్ నుంచి శ్రీనుబాబు సర్టిఫికెట్ అందుకున్నారు.

రాఖీ ముందస్తు వేడుకలు

నెక్కొండ : మండల కేంద్రంలోని సెయింట్ థెరిస్సా హైస్కూల్‌లో మంగళవారం ముందస్తు రాఖీ వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు తహీల్దార్ రాజ్‌కుమార్, ఎస్సై షేక్ జానీ పాషా, నాయక్ తహసీల్దార్ రవిలకు రాఖీ కట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ చల్లా యాకుబ్‌రెడ్డి, డైరెక్టర్ చల్లా మమత, ఉపాధ్యాయులు లావణ్య, అనిత, రమ్య, రమేష్, దేవేందర్, శ్రీనివాస్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎంపీటీసీ, నాయకులు

చెన్నారావుపేట : నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సహకారంతో మండలంలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎంపీటీసీ మొగిలి రమాదేవి, కేశవరెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బుర్ర సుదర్శన్ గౌడ్, సొసైటీ డైరెక్టర్ మజ్జి రాంబాబు తెలిపారు. మండలంలోని పాపయ్యపేట గ్రామంలో చేపట్టిన సీసీ రోడ్డు పనులను మంగళవారం వారు ప్రారంభించి మాట్లాడారు. ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి సహకారంతో రూ.60 లక్షలు పనులు మంజూరైనట్టు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు దేవ్‌సింగ్, గుర్రం రవి, బాలు, భద్రయ్య, కట్టయ్య, కుమారస్వామి, తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ వినతి

వర్ధన్నపేట : బీఆర్‌ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ తహసీల్దార్ విజయసాగర్‌కు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మరియ మంగళవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను తుంగలో తొక్కిందని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఓటమి ఖాయమన్నారు. కార్యక్రమంలో నాయకులు అనిల్, ఎలగందుల రవీందర్ గుప్తా, సమ్మయ్య, కటకం కుమారస్వామి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి..



కాంగ్రెస్‌లో చేరుతున్న బీఆర్‌ఎస్ కార్యకర్తలు

రాయపర్తి : మండలంలోని కొండాపురానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్తలు సీనియర్ నాయకుడు ఎనగందుల మురళి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో పాలకుర్తి నియోజకవర్గ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సిరెడ్డి సమక్షంలో మంగళవారం చేరారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో గాదె ఉప్పలయ్య, చిన్నపెల్లి కిష్టయ్య, మేడి భిక్షం, గాదె ఉప్పలయ్య, కొండేటి భిక్షం, కొండేటి వెంకన్న, మేడి రాము, గాదె కుమారస్వామి, చిన్నపెల్లి పార్వతమ్మ, వార్డు సభ్యురాలు గాదె పెంటమ్మ, గాదె యాకాంత, గాదె లక్ష్మి, మేడి లచ్చమ్మ, గాదె ఎల్లమ్మ, కొండేటి ఎల్లమ్మ, కొండేటి ప్రమీల, కూరపాటి వెంకటమ్మ, కొండేటి వెంకటమ్మ, గాదె సుగుణమ్మ తదితరులున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామగిరి వెంకటాచారి, డి.వెంకన్న పాల్గొన్నారు.

పథకాలకు ఆకర్షితులై చేరిక



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలు పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం చెన్నారావుపేట మండలం బోజెర్వు గ్రామంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన పలు కుటుంబాలు బీఆర్‌ఎస్‌లో చేరాయి. ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

అసంఘటిత కార్మికులకు సంక్షేమ పథకాలు

అసంఘటితరంగ కార్మికులకు అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్స్ యూనియన్ (బీఆర్‌టీయూ అనుబంధ) సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్లకు సంక్షేమ పథకాల్లో మొదటి ప్రాధాన్యం ఇచ్చే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, యూనియన్ అధ్యక్షుడు సుధాకర్, ప్రధాన కార్యదర్శి సకినాల రవి, నాయకులు వెంకన్న, రాజు, కుమారస్వామి, సుధాకర్ పాల్గొన్నారు.

పాలకుల వైఫల్యాలను ఎండగట్టండి



సమావేశంలో మాట్లాడుతున్న మాధవరెడ్డి

● ఏఐసీసీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే మాధవరెడ్డి

నెక్కొండ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని ఏఐసీసీ సభ్యుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శ్రేణులకు చెప్పారు. మండల కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు బక్కి అశోక్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశానికి మాధవరెడ్డి హాజరై మాట్లాడారు. పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. రాష్ట్రంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. మోసపూరిత హామీలతో ప్రజలను బీఆర్‌ఎస్ ప్రభుత్వం మోసగిస్తున్న తీరును ప్రజలకు వివరించాలని చెప్పారు. బీఆర్‌ఎస్ పార్టీ ఎన్ని కుట్రలు చేసిన ప్రజలు కాంగ్రెస్ వైపే ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చేపట్టనున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించారు. సమావేశంలో పార్టీ డోర్నకల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ సాంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, టీపీసీసీ సభ్యుడు పెండెం రామానంద్, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎఢ్ల జగన్మోహన్ రెడ్డి, నర్సంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండి శివకుమార్, మహిళా కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు తాటిపర్తి నాగేంద్రమ్మ, రామారపు శిరీష, నాయకులు నాయకులు కొత్తపల్లి రత్నం, రాచకొండ రఘు, కునుసోతు శంకర్, దూదిమెట్ల మల్లిక్‌యాదవ్, లావుడ్య తిరుమల్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

'సఖి'తో బాధిత మహిళలకు సాంత్వన



సంగెం : మాట్లాడుతున్న కౌన్సిలర్ శోభారాణి

సంగెం : మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సేవలు అందిస్తున్న సఖి కేంద్రం బాధిత మహిళలకు సాంత్వన కలిగిస్తుందని లీగల్ కౌన్సిలర్ శోభారాణి తెలిపారు. మండలంలోని ఆశాలపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన అంగన్‌వాడీ సెక్టార్ మీటింగ్లో ఆమె మాట్లాడారు. సఖి ద్వారా అందుతున్న సేవలపై అవగాహన కల్పించారు. పలువురు మహిళలు, బాలికలు హింసకు గురౌతున్నట్టు తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా మహిళలు, బాలికలు హెల్ప్‌లైన్ నంబర్ 181కు లేదా 0870–3571832కు ఫోన్ చేసి సాయం పొందాలని సూచించారు. సఖి కేంద్రం సేవలను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఉమ, అంగన్‌వాడీ టీచర్లు, సఖి కేంద్ర సిబ్బంది సుధ తదితరులు పాల్గొన్నారు.

గీసుకొండ : పోతరాజుపల్లిలోని అంగన్‌వాడీ సెక్టార్ సమావేశంలో సఖి కేంద్రం సేవలపై లీగల్ కౌన్సిలర్ శోభారాణి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మాధవి, సుధ, తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం



ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నర్సంపేట : హామీలను అమలు చేయడంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం విఫలమైందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అడుప నర్సింగరావు, పార్లమెంటరీ కమిటీ జనరల్ సెక్రటరీ వేములపల్లి సూర్యప్రకాశ్‌రావు తెలిపారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీఓను మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం నర్సింగరావు, సూర్యప్రకాశ్‌రావు మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం రూ.లక్ష రుణమాఫీ సకాలంలో చేయకపోవడంతో వడ్డీ పెరిగి రైతులపై మోయలేని భారం పడుతోందని చెప్పారు. నిరుద్యోగ భృతి, దళితులకు భూపంపిణీతోపాటు ఇతర హామీలు అమలు చేయడంతోపాటు ఖాళీ స్థలం ఉన్న పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు సాయం అందించాలని, గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, మహిళా సంఘాలకు వడ్డీ రాయితీని బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ నర్సంపేట మండల అధ్యక్షుడు కొక్కు జంపయ్య, నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యుడు కొత్త సురేష్, పట్టణ బాధ్యులు జనగాం వీరకుమార్ పాల్గొన్నారు.

ఆలయ ప్రతిష్ఠకు హాజరు కావాలి

రాయపర్తి : పాలకుర్తి మండలంలోని వల్మిడి గ్రామంలోని సీతారామస్వామి ఆలయ ప్రతిష్ఠకు ప్రజలందరూ హాజరు కావాలని కోరుతూ మండలంలోని తిర్మలాయపల్లి, గన్నారం గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు మంగళవారం ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లోని ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు అందించి బొట్టు పెట్టి ఆహ్వానించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, పంతంగి నర్సయ్య, పీఏ సారంగం, సర్పంచ్, ఎంపీటీసీలు గజవెల్లి అనంతప్రసాద్, కుక్కల భాస్కర్, గుడి యుగేంధర్‌రెడ్డి, వశపాక కుమారస్వామి, యాదగిరి, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఉల్లెంగుల సుధాకర్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చెల్లోజు రమేష్, బెల్లి పెద్దాపురం, తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైవింగ్ లైసెన్స్ మేళాను వినియోగించుకోండి

రాయపర్తి : మండల కేంద్రంలో ఎర్రబెల్లి దయాకర్ రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాను అర్హులు వినియోగించుకోవాలని స్థానిక ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్ కోరారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన మేళాను మంగళవారం వారు సందర్శించి మాట్లాడారు. దరఖాస్తుదారులు సకాలంలో హాజరు కావాలని సూచించారు. మేళాకు హాజరయ్యే వారికి మధ్యాహ్న భోజన సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఐత రాంచందర్, ప్రోగ్రాం ఇన్‌చార్జ్‌లు అశ్రఫ్ పాషా, సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, చందు రాము, ఉబ్బని సింహాద్రి, ఐత రవి, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.